**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ.08.01.2026** **సమయం. 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో భారత కృత్రిమ మేధ స్టార్టప్‌ల ప్రతినిధులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.
2. 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026' రెండవ ఎడిషన్ రేపటి నుండి ఈ నెల 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగుతుందని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.
3. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రుల వార్షిక సమావేశానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధ్యక్షత వహించారు.
4. కృత్రిమ మేధస్సు (AI), మానవ మేధస్సుతో కూడిన 'హైబ్రిడ్ మోడల్' పరిపాలనకు అత్యంత కీలకమని కేంద్ర ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

..........................................................

**PM - INDIAN AI START Ups**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు న్యూఢిల్లీలోని తన నివాసంలో భారత కృత్రిమ మేధ స్టార్టప్‌ల ప్రతినిధులతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి అధ్యక్షత వహించారు. వచ్చే నెలలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' కోసం, 'ఏఐ ఫర్ ఆల్: గ్లోబల్ ఇంపాక్ట్ ఛాలెంజ్'కు ఎంపికైన పన్నెండు భారతీయ స్టార్టప్‌లు ఈ సమావేశానికి

హాజరయ్యాయి. ఈ సందర్భంగా వారు తమ ఆలోచనలను, పనితీరును ప్రధానమంత్రి కి వివరించారు. సమాజంలో మార్పు తీసుకురావడానికి కృత్రిమ మేధ ఎంతో ముఖ్యమని ప్రధానమంత్రి ఈ సందర్భంగా తెలియచేశారు. వచ్చే నెలలో భారత్ నిర్వహించబోయే ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ద్వారా సాంకేతిక రంగంలో దేశం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్టార్టప్‌లు, ఏఐ పారిశ్రామికవేత్తలు దేశ భవిష్యత్తుకు కీలకమని అన్నారు. నూతన ఆవిష్కరణలతో పాటు వాటిని అమలు చేయగల సామర్థ్యం మన దేశానికి ఉందని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ద వరల్డ్' స్ఫూర్తిని ప్రతిబింబించేలా భారత్ ఒక ప్రత్యేకమైన ఏఐ నమూనాను ప్రపంచానికి అందించాలని ఈ సందర్భంగా ప్రధానమంత్రి వారిని కోరారు.

**.....NSD**

**MANDAVIYA – VBYLD**

'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్ 2026' రెండవ ఎడిషన్ రేపటి నుండి ఈ నెల 12వ తేదీ వరకు న్యూఢిల్లీలో జరగనుందనీ  కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు. శనివారం జరగనున్న అధికారిక ప్రారంభోత్సవ కార్యక్రమానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ హాజరవుతారని మంత్రి తెలిపారు. ఈ నెల 12న జరిగే ముగింపు వేడుకలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. దేశవిదేశాల నుండి 2 వేల 500 మందికి పైగా యువత ఈ కార్యక్రమంలో పాల్గొంటారని మాండవీయ తెలిపారు. ఇస్రో వ్యోమగాములు గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా, గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ నాయర్ ఈ కార్యక్రమంలో  యువతతో  సంభాషిస్తారని మంత్రి పేర్కొన్నారు.

**.....NSD**

**BJP ECONOMY**

ప్రపంచ వ్యాప్తంగా సవాళ్లు, భౌగోళిక రాజకీయ అస్థిరత నెలకొన్నప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టమైన వృద్ధిని నమోదు చేస్తోందని భారతీయ జనతా పార్టీ పేర్కొంది.  ప్రపంచంలోనే

మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారే దిశగా భారత్ స్థిరంగా అడుగులు వేస్తోందని పేర్కొంది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ ప్రతినిధి గోపాల్ కృష్ణ అగర్వాల్ స్థూల దేశీయోత్పత్తి ముందస్తు అంచనాలను గురించి తెలియచేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో తయారీ రంగం, వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థతో పాటు ఉపాధి కల్పించే నిర్మాణ రంగం, గృహ నిర్మాణ రంగాల్లో బలమైన వృద్ధి కనిపిస్తోందని ఆయన తెలిపారు.

**అగర్వాల్ బైట్ ........**

తరువాతి తరం జీఎస్టీ సంస్కరణల్లో భాగంగా పన్ను రేట్లను గణనీయంగా తగ్గించినప్పటికీ, వస్తు సేవల పన్ను వసూళ్లు ప్రతి నెలా స్థిరమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయని అగర్వాల్ పేర్కొన్నారు.

**.....NSD**

**GADKARI - ANNUAL MEETING**

కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఈరోజు న్యూఢిల్లీలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా మంత్రుల వార్షిక సమావేశానికి అధ్యక్షత వహించారు. రోడ్డు భద్రత, ప్రయాణికుల సౌకర్యాలు, వ్యాపార నిర్వహణ సరళీకరణ ఆటోమొబైల్ నిబంధనలు వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో  చర్చలు జరిగినట్లు గడ్కరీ సామాజిక మాధ్యమంలో తెలిపారు. రాజ్యాంగం ప్రకారం రవాణా అనేది ఉమ్మడి జాబితాలోని అంశం కావడంతో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సన్నిహిత సమన్వయం అత్యంత కీలకమని మంత్రి పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సమర్థవంతమైన, సురక్షితమైన, పౌర కేంద్రీకృత రవాణా పరిష్కారాలను అందించడానికి ఇటువంటి క్రమబద్ధమైన చర్చలు ఎంతో అవసరమని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

**.....NSD**

**PREZ - STUDENTS**

అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థుల బృందం ఈరోజు రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసింది. 'జాతీయ సమగ్రతా యాత్ర' లో భాగంగా ఈ విద్యార్థులు రాష్ట్రపతి భవన్‌ను సందర్శించారు. దేశంలోని గొప్ప వారసత్వాన్ని యువతకు పరిచయం చేయడమే లక్ష్యంగా, వారికి అవగాహన, స్ఫూర్తిని కలిగించే విద్యాపరమైన పర్యటనలుగా ఈ జాతీయ సమగ్రతా యాత్రలను నిర్వహిస్తారు.

**.....NSD**

**ECI CEOS CONFERENCE**

న్యూఢిల్లీలోఈరోజు భారత ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశాన్ని నిర్వహించింది. ఈ నెల 21 నుండి 23 వరకు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్' (IICDEM) సన్నాహకాల్లో భాగంగా ఈ భేటీ జరిగింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తో పాటు ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి.. IICDEM 2026 విశేషాలను, అధికారుల నిర్దిష్ట పాత్రలను వివరించారు. ఈ సదస్సులో ప్రధాన ఎన్నికల కమిషనర్లు నేతృత్వం వహించబోయే 36 థీమాటిక్ గ్రూపుల గురించి చర్చించారు. ఈ సదస్సు ఎన్నికల నిర్వహణ, ప్రజాస్వామ్య రంగంలో భారత్ ఆతిథ్యమిస్తున్న అతిపెద్ద అంతర్జాతీయ సదస్సుగా నిలవనుంది.

**.....NSD**

**PRAGATI SPECIAL STORY - INFRASTRUCTURE**

ప్రధానమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రో-యాక్టివ్ గవర్నెన్స్ అండ్ టైమ్లీ ఇంప్లిమెంటేషన్ 'ప్రగతి' (PRAGATI), 50వ సమావేశాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. 2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించినప్పటి నుండి, కీలకమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ప్రజా ఫిర్యాదులను నేరుగా

సమీక్షించడంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి. దేశంలోని పట్టణాల రూపురేఖలను మార్చడానికి చేపట్టిన గృహనిర్మాణ, మౌలిక సదుపాయాల కార్యక్రమాల పై ఈనాటి ప్రత్యేక కథనం :

**V/C**

దేశంలోని పట్టణాల అభివృద్ధి - ఆర్థిక వృద్ధికి, సామాజిక మార్పుకు ప్రధాన చోదకశక్తిగా మారుతోంది. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 48 కోట్లకు పైగా ప్రజలు నివసిస్తుండగా, 2030 నాటికి ఈ సంఖ్య 60 కోట్లు దాటుతుందని అంచనా. ఈ వేగవంతమైన పట్టణీకరణ వల్ల గృహనిర్మాణం, రవాణా, నీరు, పారిశుధ్య వ్యవస్థలపై ఒత్తిడి పెరుగుతోంది. గత పది ఏళ్లుగా కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ "మిషన్ మోడ్" విధానంలో పట్టణాభివృద్ధిని చేపట్టింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పన్నెండు ప్రగతి సమావేశాల్లో ఏడు కీలక పట్టణ పథకాలను సమీక్షించారు. వీటిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్, స్మార్ట్ సిటీస్ మిషన్, పీఎం స్వనిధి పథకాలు ఉన్నాయి. రెండు లక్షల 37 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన పద్నాలుగు కీలక ప్రాజెక్టులను ప్రగతి కింద సమీక్షించారు. వీటిలో నాలుగు ప్రాజెక్టులు ఇప్పటికే ప్రారంభం కాగా, పది అమలులో ఉన్నాయి. ప్రగతి సమీక్షల ద్వారా జవాబుదారీతనం పెరగడంతో పాటు మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాల మధ్య సమన్వయం మెరుగుపడింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ కింద దేశవ్యాప్తంగా కోటి 18 లక్షలకు పైగా ఇళ్లు మంజూరవ్వగా వీటిలో 88 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. స్మార్ట్ సిటీస్ మిషన్ 100 నగరాల్లో తుది దశకు చేరుకుంది. పీఎం స్వనిధి ద్వారా 80 లక్షల మందికి పైగా వీధి వ్యాపారులకు దాదాపు 13 వేల 800 కోట్ల రూపాయల విలువైన 96 లక్షల రుణాలు అందజేశారు.

**.....NSD**

**AIR CHIEF MARAHAL - NCC CADETS**

ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి గౌరవం, దేశభక్తి అత్యవసరమైన విలువలని ఎయిర్ స్టాఫ్ చీఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలియచేశారు. ఈరోజు

న్యూఢిల్లీలోని ఎన్సీసీ రిపబ్లిక్ డే క్యాంప్ 2026ను సందర్శించిన ఆయన, క్యాడెట్లను ఉద్దేశించి ప్రసంగించారు.  'ఆపరేషన్ సిందూర్' గురించి ప్రస్తావిస్తూ... దేశం కోసం ఏదైనా చేయాలనే భావనను ఆపరేషన్ సిందూర్ ప్రజల్లో పెంపొందించిందని తెలిపారు. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక ప్రదర్శనలు దేశ  ఐక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు.

.....NSD

**ED SEARCHES - GOVT JOB SCAM**

దేశవ్యాప్తంగా నకిలీ ప్రభుత్వ ఉద్యోగాల కుంభకోణానికి పాల్పడుతున్న ఒక  ముఠాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్  తనిఖీలు నిర్వహిస్తోంది. ఈ కుంభకోణం తొలుత భారతీయ రైల్వే పేరుతో బయటపడినట్లు దర్యాప్తు సంస్థ తెలిపింది. అయితే, విచారణలో అటవీ శాఖ, ఆర్ఆర్‌బి, ఇండియా పోస్ట్, ఆదాయపు పన్ను శాఖ, హైకోర్టు, పీడబ్ల్యూడీ, బీహార్ ప్రభుత్వం, డీడీఏ, రాజస్థాన్ సెక్రటేరియట్ వంటి 40కి పైగా ఇతర ప్రభుత్వ సంస్థలు, విభాగాల్లో కూడా ఈ మోసాలు జరిగినట్లు వెల్లడైంది. ప్రస్తుతం ఆరు రాష్ట్రాల్లోని 13 నగరాల్లో ఉన్న 15 ప్రాంతాల్లో తనిఖీలు కొనసాగుతున్నాయి.  అధికారిక ప్రభుత్వ డొమైన్‌ల పేరుతో నకిలీ ఈమెయిల్ ఖాతాలను సృష్టించి, తప్పుడు నియామక పత్రాలను పంపినట్లు  ఈడీ గుర్తించింది.

.....NSD

**JITENDRA SINGH - AI WORKSHOP**

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా స్పందించే, సమర్థవంతమైన ప్రజా పరిపాలనను నిర్మించడంలో కృత్రిమ మేధస్సు (AI), మానవ మేధస్సుతో కూడిన 'హైబ్రిడ్ మోడల్' పరిపాలనకు అత్యంత కీలకమని కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ఈరోజు తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన 'ఏఐ ఫర్ కెపాసిటీ బిల్డింగ్: ట్రాన్స్‌ఫార్మింగ్ గవర్నెన్స్' వర్క్‌షాప్‌లో ఆయన ప్రసంగించారు. కృత్రిమ మేధస్సును ఒక శక్తివంతమైన సాధనంగా మాత్రమే చూడాలని, అది అంతిమ లక్ష్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఏఐ ఎప్పుడూ మానవ విచక్షణకు, బాధ్యతకు లోబడి ఉండాలని మంత్రి పేర్కొన్నారు.

.....NSD

**BS** **EP-I**
**08-01-2026**
**PRAGATI SPECIAL STORY - INFRASTRUCTURE**

Prime Minister's flagship platform for Pro-Active Governance and Timely Implementation, PRAGATI, has marked a significant milestone with the successful conduct of its 50th meeting. Since its launch by Prime Minister Narendra Modi in 2015, PRAGATI has transformed governance by enabling real-time monitoring and resolution of key infrastructure projects and public grievances through direct Prime Ministerial review. The platform exemplifies cooperative federalism, bringing together the Centre, States, and Union Ministries on a single digital interface. Over a decade, PRAGATI has helped accelerate decision-making, resolution of issues causing delay in key infrastructure projects, and instilled a strong culture of accountability. Today, in this special series, we take a look at Housing and Infrastructure Initiatives being taken to transform country's urban landscape. A report:

**(V/C - DIPENDRA/SUPARNA)**

***India's urban transition is emerging as a major driver of economic growth and social transformation. Urban areas are currently home to over 48 crore people and projected to cross 60 crore by 2030. This rapid pace of urbanisation is placing growing pressure on housing, transport, water and sanitation systems, and urban governance. Over the past decade, the Ministry of Housing and Urban Affairs has adopted a mission-mode approach to urban development. Seven key urban schemes have been reviewed across twelve PRAGATI meetings by Prime Minister Narendra Modi, underlining their strategic importance and the need for close monitoring at the highest level. These projects include the Pradhan Mantri Awas Yojana - Urban, the Smart Cities Mission, and the PM Street Vendor's AtmaNirbhar Nidhi scheme. Fourteen key projects worth more than two lakh 37 thousand crore rupees have also been reviewed under the PRAGATI mechanism. Four of these projects have already been commissioned, while ten are under implementation. The directions issued during PRAGATI reviews have strengthened accountability, improved coordination between ministries and states, resolved implementation bottlenecks, and accelerated project execution. Under Pradhan Mantri Awas Yojana - Urban, more than one crore 18 lakh housing units have been sanctioned nationwide, with over 88 lakh houses already completed. The Smart Cities Mission has reached an advanced stage, covering 100 cities. Urban livelihoods continue to receive focused support through PM SVANidhi, with over 96 lakh loans amounting to nearly 13 thousand 800 crore rupees disbursed to more than 80 lakh street vendors. The Prime Minister's vision for the housing and urban affairs sector emphasises inclusive, sustainable, and technology-enabled cities that ensure dignified living and economic opportunity for all. With Dipendra Kumar, Suparna Saikia, Aksahvani News Delhi.***

**<><>DIPENDRA/SUPARNA/1600 HRS**

**ECI- CEOs CONFERENCE**

The Election Commission of India (ECI) today held a conference of Chief Electoral Officers (CEOs) in New Delhi. This meeting was held in the run-up to the India International Conference on Democracy and Election Management (IICDEM) to be held from the 21st to the 23rd of this month at Bharat Mandapam in New Delhi. Chief Election Commissioner Gyanesh Kumar along with Election Commissioners Dr. Sukhbir Singh Sandhu and Dr. Vivek Joshi apprised the participants about the nuances of IICDEM 2026 and their specific roles. During the conference, the CEOs also discussed the 36 thematic groups that will be led by respective CEOs at IICDEM 2026. The themes encompass all aspects of election management and are aimed at developing a body of knowledge building on the rich and varied experiences of the EMBs.

IICDEM 2026 will be the largest global conference of its kind hosted by India in the field of election management and democracy. It will be attended by nearly 100 international delegates representing Election Management Bodies (EMBs) from across the world. Representatives from international organisations, foreign missions in India, and academic experts will also participate in the event.

The conference will also see participation from leading academic institutions, including 4 IITs, 6 IIMs, 12 NLUs and IIMC, with 36 thematic groups led by CEOs of States and Union Territories and national and international academic experts contributing to deliberations.

**BJP ECONOMY**

The BJP today asserted that the Indian economy is registering robust growth and steadily moving towards becoming the third-largest economy in the world, despite global challenges and economic and geopolitical turmoil. Addressing a press conference at the BJP headquarters in New Delhi, party spokesperson Gopal Krishna Agarwal, citing the GDP advance estimates, said that under the leadership of Prime Minister Narendra Modi, strong growth is being witnessed across several key sectors, including manufacturing, agriculture and the rural economy, the labour-intensive construction sector, and the housing sector.

**(S/B: GK Agarwal)**

The spokesperson said that Goods and Services Tax (GST) collections are registering consistent month-on-month growth despite a drastic cut in GST rates as part of next-generation GST reforms. He also said that exports have reached their highest-ever level of 419 billion dollars between April and September last year, despite global headwinds and protectionist measures adopted by many countries.

**PM - INDIAN AI STRAT UPs**

Prime Minister Narendra Modi today chaired the roundtable with Indian AI Start-Ups at his residence in New Delhi. Ahead of the India AI Impact Summit 2026 to be held in India next month, twelve Indian AI start-ups who have qualified for the AI for ALL: Global Impact Challenge attended the roundtable. During the meeting, they presented their ideas and work. These Start-ups are working in a diverse set of areas including Indian language foundation models, 3D content using generative AI for e-

commerce, marketing, and personalized content creation, engineering simulations, healthcare diagnostics and medical research, among others.

During the meeting, Prime Minister highlighted the importance of artificial intelligence in bringing about transformation in society. He noted that India will host the India AI Impact Summit next month, through which the country will play a major role in the technology sector. Mr Modi emphasised that startups and AI entrepreneurs are the co-architects of India's future and said that the country has immense capacity for both innovation and large-scale implementation. He added that India should present a unique AI model to the world that reflects the spirit of Made in India, Made for the World. Mr Modi said that the world's trust in India and emphasised the need to ensure that Indian AI models are ethical, unbiased, transparent, and based on data privacy principles. Prime Minister Modi said startups should also work towards global leadership from India, and noted that India can promote affordable AI, inclusive AI, and frugal innovation globally. He also suggested that Indian AI models should be distinct and should promote local and indigenous content and regional languages.

The AI Start-Ups commended India's strong commitment to advancing the artificial intelligence ecosystem in the country. They highlighted the rapid growth and vast future potential of the AI sector. The leaders said that India now offers a robust and enabling environment for AI development, firmly placing the country on the global AI map. The meeting was attended by CEOs, Heads and representatives of Indian AI start-ups including Avataar, BharatGen, Intellihealth, Sarvam, Tech Mahindra and Zenteiq. Union Minister for Electronics and Information Technology, Ashwini Vaishnaw and Minister of State Jitin Prasada were also present during the meeting.

**AIR CHIEF MARSHAL- NCC CADETS**

Chief of the Air Staff, Air Chief Marshal Amar Preet Singh, has emphasised that dignity and patriotism are essential values for every individual to become a responsible citizen. Addressing NCC cadets during his visit to the NCC Republic Day Camp 2026 in New Delhi today, he said this awareness must be kept alive by contributing wherever possible. Highlighting Operation Sindoor, Air Chief Marshal Singh said it created a sense of awareness across the country about the importance of doing something for the nation. He also said that cultural events from various states convey a common message of unity.

**S/B AMAR PREET SINGH**

**https://x.com/PTI_News/status/2009160024095076401?s=20**

**ED SEARCHES- GOVT JOB SCAM**

The Enforcement Directorate (ED) is conducting searches in a Fake Government Job Scam against an organized gang, across the country. The agency said that the scam was initially detected in the name of Indian Railways. However, the investigation revealed that it covers over 40 other Government organisations and departments including Forest, RRB, India Post, Income Tax, High Court, PWD, Bihar Government, DDA, Rajasthan Secretariat and others.

Searches are ongoing at 15 locations in 13 cities of six states. This includes

Muzaffarpur and Motihari in Bihar, Kolkata in West Bengal, Ernakulam, Pandalam, Adoor, and Kodur in Kerala, Chennai in Tamil Nadu, Rajkot in Gujarat and Gorakhpur, Allahabad and Lucknow in Uttar Pradesh.

ED noted that the gang used fake email accounts, impersonating official government domains to send fraudulent joining letters. The probe agency added that, to gain trust, the gang made initial salary payments for 2-3 months to some victims, who were placed in roles like RPF, TTE, and Technician in Indian Railways.

**<><><> VISHNU/1254 HRS**

**NEELAM** **DP-I**

**08.01.26**

**PREZ - STUDENTS**

A group of students from Arunachal Pradesh today called on President Droupadi Murmu at Rashtrapati Bhavan. The students visited Rashtrapati Bhavan as part of a National Integration Tour.

The National Integration Tours are educational and motivational tours for youth with an aim to provide an insight into the rich heritage of the country.

**<><>RISHU/1356**